# మనం





## నిజామాబాద్ కామారెడ్డి

గురువారం । 16 । ఏప్రిల్ । 2026 పేజీలు: 7




## నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



### సిద్ధ రామేశ్వరాలయ సమస్యల పరిష్కారానికి
## షబ్బీర్ అలీ హామీ

**అధికారులకు కీలక ఆదేశాలు**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భిక్నూర్ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధి, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల బృందం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీని కామారెడ్డిలో మర్యాదపూర్వకంగా కలిశారు.

2

# అరైవ్ అలైవ్
## కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

- మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్, సీపీ సాయి చైతన్య.
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.
- అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
- ప్రజలలో మార్పు రావాలి.
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

2







# అనుమతి లేని నిర్మాణంపై చర్యలు ఏవి?

- అధికార అండతో అక్రమ నిర్మాణం.
- అధికారుల సమన్వయ లోపం!
- ప్రజాప్రతినిదికి రూల్స్ వర్తించావా..?

2

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 20వార్డ్ లో కుక్కల గుట్ట సమీపంలో మున్సిపాలిటీ అనుమతి తీసుకోకుండా పై అంతస్తూ అలాగే పెంటహోస్ నిర్మాణం చేస్తూ మున్సిపల్ అదయానికి గండికోట్టిన వైనం కనబడుటలేద ఆ భవనం మొన్న కొత్తగా గెలిచిన అధికార పార్టీ కౌన్సిలర్ ది అని తెలిసింది అయితే సామాన్యులకు ఒకలెక్క అధికార పార్టీ కౌన్సిలరకు ఒక లెక్కనా? అనేది అప్రాంతం వాసులు ప్రశ్నిస్తున్నారు.






# 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి

- మంత్రికి స్వాగతం పలికిన కలెక్టర్, సీపీ సాయి చైతన్య.
- రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.
- అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.
- ప్రజలలో మార్పు రావాలి.
- రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.





నిజామాబాద్, ఏప్రిల్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ); రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా 'అరైవ్ అలైవ్' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో పాల్గొనేందుకు హెలీకాప్టర్ ద్వారా మంత్రి మధ్యాహ్నం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కలెక్టర్ ఇలా త్రిపాఠి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, అదనపు కలెక్టర్ దిలీప్ కుమార్, సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియా, రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశ వేణు తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుండి పోలీసు బందోబస్తు మధ్య ఆయన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్దకు చేరుకున్నారు.



'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కోసం చేపట్టిన బైక్ ర్యాలీని జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ కంఠేశ్వర్ బైపాస్ చౌరస్తా వరకు చేరుకోగా, అక్కడ విద్యార్థులతో కలిసి మానవహారంగా ఏర్పడ్డారు. జిల్లా అధికారులతో పాటు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి, మేయర్ ఉమారాణి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ తదితరులు మానవహారంలో భాగస్వాములు అయ్యారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేస్తామని, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ., అతివేగం, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతోనే రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. దీంతో అనేక కుటుంబాలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని పేర్కొన్నారు. ఎన్ని చట్టాలు నిబంధనలు అమలు చేసినా, ప్రజలలో మార్పు రానంత వరకు ప్రమాదాలను నిలువరించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. దీనిని గుర్తిస్తూ పోలీస్ రవాణా శాఖల ఆధ్వర్యంలో ప్రజలలో అవగాహన కల్పించడం కోసం అరైవ్ అలైవ్ పేరుతో ప్రభుత్వం విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తోందని వెల్లడించారు. అన్ని వర్గాల వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రమాదాల నివారణకు తమవంతు దోహదపడాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడిన క్షతగాత్రులును తక్షణమే స్పందించి ఆస్పత్రికి తరలించాలని, అలా కృషి చేసిన వారిని రహ వీర్ కింద రూ.25 వేల నగదు ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత వాహనాలు నడిపే సమయంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలన్నారు.

# అనుమతి లేని నిర్మాణంపై చర్యలు ఏవి...?

- అధికార అండతో అక్రమ నిర్మాణం.
- అధికారుల సమన్వయ లోపం!
- ప్రజాప్రతినిదికి రూల్స్ వర్తించావా..?




ఆర్మూర్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని 20వార్డ్ లో కుక్కల గుట్ట సమీపంలో మున్సిపాలిటీ అనుమతి తీసుకోకుండా పై అంతస్థు అలాగే పెంటహోస్ నిర్మాణం చేస్తూ మున్సిపల్ అదయానికి గండికోట్టిన వైనం కనబడుటలేద ఆ భవనం మొన్న కొత్తగా గెలిచిన అధికార పార్టీ కౌన్సిలర్ ది అని తెలిసింది అయితే సామాన్యులకు ఒకలెక్క అధికార పార్టీ కౌన్సిలరకు ఒక లెక్కనా? అనేది అప్రాంతం వాసులు ప్రశ్నిస్తున్నారు. పర్మిషన్ తీసుకోవడం లేఅ కౌన్సిలర్ పర్వాలేదు అనుకున్నారేమో తెలదు కాని గ్రౌండ్ ఫ్లోర్ నుండి మొదలుకొని ఐదు అంతస్థులు ఒక పెంటహోస్ నిర్మాణం అయితే చేపట్టారు. పనులు మాత్రం చకచక జరుగుతున్న భవనం పూర్తికావస్తున్న కాని అటువైపు మున్సిపల్ అధికారులు అధికార పార్టీ మన కౌన్సిలర్ రే కదా అని మౌనం గా ఉన్నారా..? ఆనేది ఏమాత్రం అంతు చిక్కడం లేదు. అధికారం ఉంది కదా అని అక్రమ నిర్మాణం చేస్తే ఎలా? అని కొందరి ప్రశ్న..




**అనుమతి లేని నిర్మానలు కులుస్తారా?**

ఆర్మూర్ మున్సిపాలిటీ పాలనా ఇప్పుడిప్పుడే కుదురుకొంటోంది కొత్తగా ఏర్పడ్డ కౌన్సిల్ ముందు అన్ని సమస్యలే ఎదురైనాసరే ముందుకు వెళ్ళడానికి శతవిధాలా ప్రయత్నం చేస్తున్నారు. అయితే 20వార్డ్ లో నిర్మాణం చేస్తున్న ఒక భవనం కొన్ని అనుమతులను తీసుకోకుండానే పనులు చేస్తున్నారు. పైన వేసే ఫ్లోర్ పెంటహోస్ కు ఎలాంటి అనుమతి లేదు అలాగే సెట్ బ్యాక్ ఫైర్ సేఫ్టీ ఇరిగేషన్ కాలువ కు 70 మీటర్ల స్థలం వదలాలి ఇరిగేషన్ నుండి ఎన్వోసి తీసుకోవాలి ఇలాంటి వి ఏమి తీసుకోకుండా అంత పెద్ద భవననిర్మాణ చేస్తున్న మున్సిపాలిటీ ఆదాయానకి గండి కొడుతున్న మున్సిపల్ అధికారులు మౌనంగా ఉంటున్నారు. అంటే కారణం ఏమై ఉంటుంది అని అక్కడి వాసులు చర్చించుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్ రావ్, అ భవనం పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో లేక మన కౌన్సిలర్ రె కదా అని వదిలి పెడతారో వేచి చూడాలి.


# సిద్ధ రామేశ్వరాలయ సమస్యల పరిష్కారానికి షబ్బీర్ అలీ హామీ

**అధికారులకు కీలక ఆదేశాలు**

భిక్నూర్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన భిక్నూర్ సిద్ధ రామేశ్వర ఆలయ అభివృద్ధి, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మరియు డైరెక్టర్ల బృందం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీని కామారెడ్డిలో మర్యాదపూర్వకంగా కలిశారు.

**వినతిపత్రం సమర్పణ - తక్షణ స్పందన.**

ఆలయ చైర్మన్ లింబాద్రి నేతృత్వంలోని బృందం షబ్బీర్ అలీని కలిసి ఆలయానికి సంబంధించిన పలు దీర్ఘకాలిక సమస్యలను వివరిస్తూ వినతిపత్రం సమర్పించారు. భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ఆలయ భూము లు మరియు ఇతర పరిపాలనాపరమైన ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన షబ్బీర్ అలీ అక్కడికక్కడే ఎండోమెంట్ (దేవదాయ శాఖ) అధికారులతో ఫోన్లో మాట్లాడారు. సిద్ధ రామేశ్వరాలయానికి ఉన్న ప్రాముఖ్యతను గుర్తు చేస్తూ, పెండింగ్లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మరియు ఆలయ ప్రతినిధులు పాల్గొన్నారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, భిక్నూర్ ఉపసర్పంచ్ మోహన్ రెడ్డి, ఆలయ చైర్మన్ లింబాద్రి, ముఖ్య నాయకులు దయాకర్ రెడ్డి మరియు ఆలయ డైరెక్టర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సిద్ధ రామేశ్వరాలయం భిక్నూర్ ప్రాంతంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొలువబడే క్షేత్రం. ప్రభుత్వ సలహాదారుల స్థాయిలో చర్చలు జరగడం, అధికారులు తక్షణమే ఆదేశాలు అందుకోవడం వల్ల ఆలయ అభివృద్ధి పనులు వేగవంతం అయ్యే అవకాశం ఉంది. భక్తులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా ఈ భేటీ ఒక సానుకూల పరిణామంగా స్థానికులు భావిస్తున్నారు.



# నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



భీంగల్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): జిల్లాలో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. భీంగల్ మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం బాల్కొండ నియోజకవర్గ స్థాయి అధికారులతో ఆమె నీటి సరఫరాపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా నీటి లభ్యత, పైపులైన్ల మరమ్మతులు, ఇతర క్షేత్రస్థాయి సమస్యలపై ఆరా తీశారు. ఏ ఒక్క ఆవాస ప్రాంతంలోనూ నీటిఎద్దడి రాకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. వేసవిలో నీటి సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని.. చేతిపంపులు, బోరుబావులకు అవసరమైన చోట వెంటనే మరమ్మతులు చేయించాలని.. పైపులైన్ల లీకేజీలను అరికట్టడంతో పాటు, ప్రతి ఇంటికీ నల్లా ద్వారా శుద్ధిచేసిన జలాలు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోని వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయించాలని ఆదేశించారు. జూన్లో విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలకు నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూళ్లకు సమృద్ధిగా నీరుఅందేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రక్రియలో స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' నిర్మాణానికి సంబంధించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భీమ్ గల్ మండలం గోన్గొప్పుల ప్రభుత్వ పాఠశాల ఆవరణను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ లైబ్రరీ, కంప్యూటర్ గదులు, ఆర్వో ప్లాంట్ వంటి అన్ని ఆధునిక వసతులతో కూడిన ప్రణాళికలను రూపొందించాలన్నారు. కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేందర్, డీపీవో శ్రీనివాస్ రావు, డీఈవో అశోక్, ఇతర నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డి బాలికల హాస్టల్ ఘటనపై చర్యలు తీసుకోవాలి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పి. శివప్రసాద్, కో - కన్వీనర్ ఎల్. సంపత్ కుమార్ మాట్లాడుతూ., ఎల్లారెడ్డి బాలికల హాస్టల్లో జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ వార్డెన్, వాచ్మన్, కుక్ తదితర సిబ్బంది తమ బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం వల్లే విద్యార్థిని మృతి చెందినట్లు వారు ఆరోపించారు. ఘటన అనంతరం రాత్రి సమయంలోనే విద్యార్థినిని ఆసుపత్రికి తరలించి, తల్లిదండ్రులకు ఆలస్యంగా సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఈ ఘటనకు బాధ్యులైన హాస్టల్ వార్డెన్, సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి మరియు సంబంధిత సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మృత విద్యార్థిని కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. డిమాండ్లు నెరవేర్చకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సన్నీ, పి. జస్వంత్, రవికుమార్, రణధీర్ తదితరులు పాల్గొన్నారు.







# కోర్టు తీర్పుతో దళిత క్రైస్తవులు అన్యాయం

**- క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్.**

**-పాల్గొన్న క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అశోక్, రమేష్ జాన్, దళిత సంఘ నేతలు**

ఆర్మూర్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీలుగా వర్తించరని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం దళితులకు అన్యాయం చేయడమేనని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి అష్ట అధ్యక్షుడు డాక్టర్ అశోక్, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాణిక్యాల శ్రీనివాస్ అన్నారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో బుధవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దళితులు క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సి హోదా రద్దు చేయడంపై సుప్రీంకోర్టు పునఃసమీక్షించాలని కోరారు. మతం వేరు కులం వేరు అని ఈ రెండింటిని వేరువేరుగా చూడాలన్నారు. క్రైస్తవ మతంలోకి మారితే దళితులకు ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం వర్తించదని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం వలన అణగారిన దళితులకు అన్యాయం జరిగినట్లని పేర్కొన్నారు. హిందువులలోని ఇతర కులస్తులు క్రైస్తవ మతంలోకి మారిన బీసీలుగానే పరిగణలోకి తీసుకుంటారని చెప్పారు. దళితులు మతం మారితేనే ఎస్సి హోదా పోతుందా అని వారు ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు మత స్వేచ్ఛను, ప్రాథమిక హక్కులను కాలరాస్తుందని చెప్పారు. దళితులు కాకుండా ఇతరులు క్రైస్తవులుగా మారితే రిజర్వేషన్లు వర్తిస్తున్నాయని చెప్పారు. మతం, కులాలు వేరు కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ చట్టాలను వర్తింపజేయాలన్నారు. సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఇచ్చిన తీర్పును తొలగించాలని ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి బి దేవరాం, ప్రజాస్వామ్య పరిరక్షణ కమిటీ మండల చైర్మన్ మూగ ప్రభాకర్ మాట్లాడుతూ., దళిత క్రైస్తవులకు రిజర్వేషన్లను తొలగిస్తామనడం సమంజసం కాదన్నారు. అగ్రవర్ణాలకు సైతం రిజర్వేషన్లు అమలు చేస్తూ అణగారిన వారిని రిజర్వేషన్లు తొలగిస్తే సమిష్టిగా ఉండి ఉద్యమిస్తామన్నారు. దళిత క్రైస్తవులపై ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం పునః సమీక్షించాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆర్మూర్ క్రైస్తవ అసోసియేషన్ మండల అధ్యక్షులు జాన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పాస్టర్ రాజ్ పాల్ దినకర్, పాస్టర్ ప్రకాష్, పాస్టర్ ఆగస్టిన్ పాల్గొన్నారు.



# జాతీయ హాకీకి ఎంపికైన గర్గుల్ విద్యార్థిని వీణ

**– అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): జిల్లాలోని గర్గుల్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కలిగోట వీణ జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి భారత జట్టుకు ఎంపికై గర్వకారణంగా నిలిచింది. రాంచీ, రాజగిర్లో జరిగిన సబ్ జూనియర్ నేషనల్ హాకీ చాంపియన్షిప్లో ఆమె అద్భుత ప్రదర్శనతో ఇండియన్ టీం క్యాంపుకు ఎంపికైంది. ఏప్రిల్ 19 నుంచి భోపాల్లోని ఎస్ఏఐ సెంటర్లో జరిగే శిక్షణ శిబిరంలో పాల్గొననున్న వీణ, అక్కడి నుంచి జపాన్లో జరగనున్న అండర్-18 ఆసియా కప్కు భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించనుంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బుధవారం తన చాంబర్లో వీణను అభినందించి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ రాజు, ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ కృషి చేస్తుంది



నిజామాబాద్, ఏప్రిల్ 15 ( మనం జిల్లా ప్రతినిధి ): ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి టీఎన్జీవోస్ కృషి చేస్తుందని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. ఆ మేరకు బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ కాన్ఫరెన్స్ హాల్లో టీఎన్జీవోస్ బోధన్ యూనిట్ను నూతనంగా ఎన్నుకున్నారు. బోధన్ యూనిట్ ఎన్నిక అనంతరం సుమన్ కుమార్ మాట్లాడుతూ., నూతనంగా ఎన్నికైన శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బోధన్ యూనిట్ అధ్యక్షుడిగా కార్తీక్ (ట్రెజరీ శాఖ), కార్యదర్శిగా సాయిలు (వ్యవసాయ శాఖ) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. వ్యవసాయ శాఖ రిటైర్డ్ సీనియర్ అసిస్టెంట్ వనమాల సుధాకర్ ఎన్నికల అధికారిగా, సహాయక ఎన్నికల అధికారిగా జాఫర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మచ్చుకూరి సతీష్, టీఎన్జీవో నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఆర్మూర్ యూనిట్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశికాంత్ రెడ్డి, విశాల్, టీఎన్జీవో భీమ్గల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సృజన్ కుమార్, సాయికుమార్, రూరల్ యూనిట్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మ, గంగరాజు, మహేందర్, శ్రీనివాస్, స్వామి,భూమయ్య బోధన్ యూనిట్ ఉద్యోగులు హాజరయ్యారు.




# ఎస్సీ కాలనీకి తీరిన నీటి కష్టాలు

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలోని ఎస్సి కాలనిలో గత కొన్నేళ్లుగా రెండు బోరుబావులు పాడై, వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా ఉండి తీవ్ర నీటి సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి. ఈ పరిస్థితిని గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ దృష్టికి తీసుకువెళ్లడంతో తక్షణమే స్పందించి ఎస్సి కాలనిలో బోర్ వేయించి బుధువారం మోటార్ బిగించి పూజలు నిర్వహించి నీటిని విడుదల చేశారు. దీనితో కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ నీటి సమస్య గురించి చెప్పగానే తక్షణమే స్పందించి మా తాగునీటి సమస్య పరిష్కారం చేసినందుకు గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ కి, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్ కి, అలాగే ఈ నీటి సమస్య పరిష్కారం కోసం ఎంతో బాధ్యతాయుతంగా ముందుండి నడిపించిన వార్డ్ మెంబెర్ దాసరి రాకేష్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు రాకేష్, సంతోష్,అజయ్, సాదుల్లా,సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వన్నెల రాజేశ్వర్,మారుపక నరేష్, సల్మాన్ , ఉబేద్ సంగా సభ్యులు, ఉబేద్, బండి ఆంజనేయులు, సదానంద్ వీరన్న, పాల్గొన్నారు.

# బగ్గుమంటున్న భానుడు

- 44 డిగ్రీలు దాటుతున్న ఎండ.
- బయటకు రావాలంటే జంకుతున్న ప్రజలు.
- జాగ్రత్త వహించాలంటున్నా అధికారులు.

నిజామాబాద్, ఏప్రిల్ 15 ( మనం ఉమ్మడి నిజామాబాద్ బ్యూరో ); ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలలో భానుడు బగ్గమంటున్నాడు. ఉదయం నుండే ఎండలు మండిపోవడంతో ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 42సి - 44సి దాటిపోతున్నాయి. మధ్యాహ్నం సమయంలో వడగాలుల తీవ్రత ఎక్కువగా ఉంది. రానున్న 3 రోజులు మరింత వేడి పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 12 నుండి 3 గంటల వరకు బయటకు రాకూడదని, వడదెబ్బ పట్ల అప్రమత్తంగా



ఉండాలని, తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఎండ తీవ్రతకు వాహనాలు (ముఖ్యంగా బైక్లు, ఏసీ కార్లు) ఓవర్ హీట్ అయ్యే అవకాశం ఉన్నందున, తరచూ కూలెంట్ చెక్ చేసుకోవాలని సూచిస్తున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని, జాగ్రత్తగా ఉండాలని తెలుపుతున్నారు.

# రైతు పక్షపాతిగా కామారెడ్డి ఎమ్మెల్యే

- త్వరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.

భిక్నూర్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి నియోజకవర్గ రైతాంగ సంక్షేమం కోసం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మరో కీలక అడుగు వేశారు. ప్రస్తుత సీజన్లో మొక్కజొన్న సాగు చేసిన రైతులు మార్కెటింగ్లో ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఆయన నేరుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రితో చర్చలు జరిపారు.

**మంత్రి సానుకూల స్పందన**

నియోజకవర్గంలో మొక్కజొన్న పంట దిగుబడి, రైతుల అవసరాలను వివరించిన ఎమ్మెల్యే విన్నపానికి వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు. జిల్లాలో త్వరలోనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, రైతులకు కనీస మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

**దళారులను నమ్మవద్దు: కిసాన్ మోర్చా విజ్ఞప్తి.**

ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు రైతులకు కీలక విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు తొందరపడి తక్కువ ధరకే దళారులకు పంటను అమ్ముకోవద్దని కోరారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కాలన్నదే బీజేపీ లక్ష్యమని వారు స్పష్టం



చేశారు. రైతుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కి , రైతుల తరపున మరియు బీజేపీ శ్రేణుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు జిల్లా అధ్యక్షులు కాటిపల్లి భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి గంగరెడ్డి, జిల్లా కోశాధికారి రెడ్డి రమేష్ రెడ్డి, కిసాన్ మోర్చా నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు వలకొండ రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు జైపాల్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఉప్పరి రమేష్, ప్రజా ప్రతినిధులు లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ జిల్లెల్ల లింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిరుమలేష్, పొన్నాల రంజిత్ కుమార్

ఇతర నాయకులు సుధాకర్ రెడ్డి, చంద్రం మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే చొరవతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రక్రియ వేగవంతం కావడం, స్థానిక రైతాంగానికి పెద్ద ఊరటనిచ్చే అంశం. మద్దతు ధర లభించడమే కాకుండా, మధ్యవర్తుల దోపిడీకి అడ్డుకట్ట పడే అవకాశం కనిపిస్తోంది.

# పీఎం పోషణలో భారీ లోపాలు బహిర్గతం

- మధ్యాహ్న భోజనంపై సర్పంచ్ క్యాతం యోగేష్ ఫైర్.
- విద్యార్థులతో కలిసి భోజనం చేసి షాకింగ్ నిజాలు వెలికితీత.
- గుడ్లు, రాగి జావ మాయం.
- పప్పు చారుతోనే సరిపెడుతున్న నిర్వాహకులు.
- పిల్లల ఆరోగ్యంతో ఆటలు ఆడుతున్నారా?
- సర్పంచ్ ఆగ్రహం, చర్యలకు డిమాండ్...

రెంజల్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): రెంజల్ మండలంలోని నీలా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన మంత్రి పోషణ శక్తి నిర్మాణ పథకం అమలులో సంచలనాత్మక లోపాలు బయటపడ్డాయి. బుధవారం గ్రామ సర్పంచ్ క్యాతం యోగేష్ ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మికంగా పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం అనంతరం విద్యార్థులతో మాట్లాడిన సర్పంచ్, అక్కడి వాస్తవ పరిస్థితులు చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను పూర్తిగా విస్మరించి, విద్యార్థులకు అందాల్సిన పోషకాహారం ఇవ్వడం లేదని మండిపడ్డారు. గుడ్లు ఇవ్వాల్సిన రోజుల్లో ఇవ్వకపోవడం, రాగి జావ అందించకపోవడం, చివరకు కేవలం పప్పు చారుతోనే భోజనం సరిపెడుతున్నారని తీవ్రంగా విమర్శించారు. పిల్లల ఆరోగ్యాన్ని







కాపాడాల్సిన కీలక పథకాన్ని ఈ విధంగా నిర్లక్ష్యం చేయడం అత్యంత ఆందోళనకరమని సర్పంచ్ క్యాతం యోగేష్ హెచ్చరించారు. వెంటనే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, లేని పక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర చర్చ మొదలైంది. తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పిల్లల పోషకాహారంపై జరుగుతున్న ఈ నిర్లక్ష్యంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందిస్తారా..? లేక ఇలాగే కొనసాగుతుందా..? అన్నది ఇప్పుడు కీలకంగా మారింది... చూడాలి ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో...

# కమ్మర్పల్లి మండలంలో వినూత్నంగా రోడ్డు భద్రతా అవగాహన

**– తల్లిదండ్రులకు పోస్ట్ కార్డులు పంపిన విద్యార్థులు.**

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక 'అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ 2026 లో భాగంగా బుధవారం చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే కార్యక్రమాన్ని కమ్మర్పల్లి పోలీసుల ఆధ్వర్యంలో మండలంలోని స్కూల్స్ లో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కమ్మర్పల్లి, చౌట్పల్లి, ఉప్లూర్, హాసాకొత్తూర్, కోనసముందర్, కోనాపూర్ మరియు బషీరాబాద్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనల





ఆవశ్యకతను తెలుపుతూ పోస్ట్ కార్డులు రాయించే వినూత్న కార్యక్రమాన్ని పోలీసులు చేపట్టారు. నాన్న, దయచేసి నా కోసం, అమ్మ కోసం హెల్మెట్ వాడండి, మద్యం సేవించి వాహనం నడపకండి, మనందరి కోసం ట్రాఫిక్ రూల్స్ పాటించండి వంటి భావోద్వేగ భరితమైన, సూటియైన సందేశాలతో కూడిన పోస్ట్ కార్డులను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పంపారు. పెద్దల్లో మార్పు తీసుకురావడానికి పిల్లల ద్వారా చేసిన ఈ ప్రయత్నం అందరినీ ఆకట్టుకుంది. దీంతోపాటు విద్యార్థులకు సురక్షితంగా రోడ్డు దాటడం సీటు బెల్ట్ మరియు హెల్మెట్ వాడకం, స్కూల్ బస్సుల్లో భద్రత తదితర అంశాలపై పోలీసులు డెమో ద్వారా వివరించారు. ముఖ్యంగా మైనర్ల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, పాఠశాలల వద్ద అతివేగం వంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు.









# యూఎస్ ట్రేడ్ డీల్కు వ్యతిరేకంగా సత్యాగ్రహ దీక్ష

**– దీక్షలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): యూఎస్ ట్రేడ్ డీల్కు వ్యతిరేకంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. కాంగ్రెస్ జాతీయ యువజన కార్యదర్శి రోషిని జైస్వాల్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ దీక్ష జరిగింది. దీక్షలో పాల్గొన్న వారికి నిమ్మరసం ఇచ్చి చైర్పర్సన్ దీక్షను విరమింపజేశారు. యూఎస్ ట్రేడ్ డీల్ వల్ల దేశీయ రైతులు, వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ కంపెనీలకు ప్రాధాన్యం పెరిగి, స్థానిక ఉత్పత్తులు మరియు రైతుల జీవనోపాధిపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్, సర్దార్, ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు సందీప్, జిల్లా కార్యదర్శులు అజ్మత్, అన్వేష్, కౌన్సిలర్లు మజీద్, అంజాద్, సత్యం, గణేష్, బబ్లు, లడ్డు, సిద్దిక్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.




# వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

భీంగల్ ,ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): భీంగల్ పట్టణంలోని బాపూజీనగర్ కాలనీలో సాగుతున్న వ్యభిచార దందా వ్యవహారాన్ని పోలీసులు గుట్టురట్టు చేశారు. భీమ్గల్ ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం., విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం భీమ్గల్ పోలీసులు ఓ నివాసంపై ఆకస్మిక దాడి నిర్వహించి, నలుగురు పురుషులు సహ ఇద్దరు మహిళల బాపూజీనగర్లో చందు, కమలేష్ ఇద్దరు వ్యక్తులు ఓ ఇంటిని అద్దెకు తీసుకుని, బయట వ్యక్తులను ఆకర్షిస్తూ వ్యభిచారం నిర్వహిస్తున్నారు. పోలీసుల దాడి సమయంలో ఓ వ్యక్తితో పాటు ఓ మైనర్ను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా వారి వద్ద నుంచి రూ.2,450 నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చించారు. నిందితులను రిమాండ్కు తరలించి, తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నామని ఆయన వి వరించారు. ఈ ముఠా చెర నుంచి రక్షించబడిన ఇద్దరు మహిళలను సురక్షిత ప్రాంతానికి తరలించారు. వారికి నిబంధనల ప్రకారం కౌన్సెలింగ్ ఇచ్చి, అవసరమైన ప్రభుత్వ సహాయాన్ని అందజేయనున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు.

# పలు గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మోర్తాడ్, ఏప్రిల్ 15( మనం న్యూస్ ): మోర్తాడ్ మండలంలోని పాలెం డోనపాల్, తిమ్మాపూర్ గ్రామాలలో స్థానిక సర్పంచులు బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల రాములు మాట్లాడుతూ., ప్రభుత్వం వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని



అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డోనపాల్ సర్పంచ్ బాజమ్మ రాములు, ఉప సర్పంచ్ సాయి, మాజీ సర్పంచ్ దేవన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ కార్యదర్శి కాశీరాం, పాలెం సర్పంచ్ రాధా రవి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, తిమ్మాపూర్ సర్పంచ్ నరేష్, ఉప సర్పంచ్ సదానంద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన

రుద్రూర్, ఏప్రిల్ 15 (మనం న్యూస్): అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం రుద్రూర్ బస్టాండ్ వద్ద ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయన్న మాట్లాడుతూ., మద్యం సేవించి అతివేగంతో వాహనాలు నడుపరదని, దాని వల్ల జరిగే దుష్పరిణామాలను వివరించారు. సురక్షిత ప్రయాణం కుటుంబ సభ్యులకు ఎంతో క్షేమదయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం

బిచ్కుంద, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): బిచ్కుంద మండల కేంద్రంలో బుధవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల బిచ్కుందలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిచ్కుంద ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హెల్మెట్ ప్రాముఖ్యతను వివరించి, దాన్ని సరైన విధంగా ఎలా ధరించాలో ప్రాక్టికల్గా చూపించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి హ్యూమన్ చెయిన్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, ప్రజల్లో భద్రతా చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా పోలీసు శాఖ కృషి కొనసాగుతోందని బిచ్కుంద పోలీస్ స్టేషన్ ఎస్ఐ తెలిపారు.

# ఎల్లారెడ్డి వసతి గృహంలో విద్యార్థిని మృతి



ఎల్లారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): ఎల్లారెడ్డి వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థిని మృతి చెందిన ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయంశంగా మారింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. ఎల్లారెడ్డిలోని బీసీ బాలికల వసతి గృహంలో 8వ తరగతి చదువుతున్న శ్రావణి అనే విద్యార్థి బుధవారం తెల్లవారుజామున వసతి గృహం వరండాలో పడి మృతి చెందింది. శ్రావణి తెల్లవారుజామున వాష్ రూమ్ కోసం వెళ్లి వస్తుండగా పడి మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. వరండాలో విద్యార్థిని పడిపోవడాన్ని గమనించిన వసతి గృహం సిబ్బంది హుటాహుటిన ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ శ్రావణిని పరిశీలించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆర్డీవో ప్రభాకర్ తహశీల్దార్ ప్రేమ్, సీఐ రాజిరెడ్డి, ఎస్ఐ మహేష్ ఆస్పత్రికి చేరుకున్నారు. అనంతరం విచారణ నిమిత్తం వసతిగృహానికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. నస్రుల్లాబాద్ మండలం హాజీపూర్నకు చెందిన శ్రావణికి తండ్రి లేకపోవడంతో వసతి గృహంలో ఉండి నాలుగేళ్లుగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. శ్రావణి తల్లి, అన్న, అక్క హైదరాబాద్ లో పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. అందరితో కలిసిమెలిసి ఉండే శ్రావణి మృతి చెందడంతో హాస్టల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. విద్యార్థి పడి చనిపోయిందా? లేక గుండె పోటుతో చనిపోయిందా అనే వివరాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై అధికారులు వైద్యులతో విద్యార్థులతో చర్చిస్తున్నారు. అయితే వసతిగృహంలో నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థిని మృతి చెందిందని ఆరోపిస్తూ హాజీపూర్ గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. వారంతా స్థానిక పోలీస్స్టేషన్కు తరలివచ్చారు. సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు.



# ఉప్లూర్ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో కమ్మర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ముప్పై సంవత్సరాల పై బడిన వాళ్లందరికీ ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. అలాగే వైద్యులు మరియు వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు ఆరోగ్య సంరక్షణపై అవగాహన కలిగించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్మర్ పల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నర్సింహ స్వామి, ఉప సర్పంచ్ తక్కురి శేఖర్ వార్డ్ సభ్యులు సురేష్, సాదుల్లా, నాయకులు మారుపక నరేష్, ఏఎన్ఎం అరుణకుమారి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బిచ్కుంద మున్సిపాలిటీలో సాధారణ సమావేశం

బిచ్కుంద, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): బిచ్కుంద మండల కేంద్రంలో బుధవారం మున్సిపాలిటీలో సాధారణ సమావేశము ఏర్పాటు చేశారు.  ఈ సమావేశములో 12 వార్డులకు సంబంధించిన వార్డు కౌన్సిలర్లు లో 10 మంది పాల్గొని వార్డుల్లో గల సమస్యలను పై చర్చలు జరిపారు. మరియు పట్టణంలోని పారిశుద్యం, వేసవి దృష్టిలో ఉంచి నీటి సరఫరా, వీధి దీపాలు తదితర వాటిపై చర్చలు జరిపి పట్టణంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకునే విధంగా పరిపాలన కొనసాగించాలని వారు ఈ సమావేశములో కోరారు. పట్టణంలోని ఆయా వార్డుల్లో కావాల్సిన అభివృద్ధి పనులపై చర్చలు జరిపి తీర్మాణాలు చేశారు. ఈ సమావేశంలో చైర్ పర్సన్  సీమ శెట్కార్, వైస్ చైర్మన్ పి.భాగ్య లక్ష్మి, కౌన్సిల్ సభ్యులు, కమీషనర్ బి. శ్రీహరి రాజు, ఏ ఈ జగన్ మోహన్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ గిరిధర్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్, విశాల్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన కిడ్స్ ప్లే జోన్ షోరూమ్ ప్రారంభించిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన వన్ టైం కిడ్స్ ప్లే జోన్ షోరూమ్ను టీపీసీసీ  రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., చిన్నారుల వినోదం, అభివృద్ధికి ఇలాంటి ప్లే జోన్లు అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గడ్డమీది మహేష్, మజీద్, ఉపాధ్యక్షుడు పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, పిడుగు సాయిబాబా, చాట్ల వంశీ, రంగా రమేష్ గౌడ్, రమేష్, బండారి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ను కలిసిన గడ్డం ఇందుప్రియ

**– కాంగ్రెస్ బలోపేతంపై దృష్టి.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): హైదరాబాద్లో ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ను ను మాజీ మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందు ప్రియా చంద్రశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మీనాక్షి నటరాజన్ ఆకాంక్షించారు. కాంగ్రెస్ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరుతున్నాయన్న విషయంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఇందుప్రియను అభినందించారు. ఈ సమావేశంలో పార్టీ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# గోలిలింగాల పాఠశాలలో విద్యార్థులకు భావోద్వేగ వీడ్కోలు.

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): మండలంలోని గోలిలింగాల గ్రామంలోని ఎంపీయుపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఏడవ తరగతి విద్యార్థులు, ఎనిమిదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నో సంవత్సరాలుగా కలిసి చదివిన విద్యార్థులు పాఠశాల విడిచి వెళ్తుండటంతో భావోద్వేగ వాతావరణం నెలకొంది. ఉన్నత చదువులు అభ్యసించి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్రకాయల రోజా, ఉప సర్పంచ్ రవి, ఏఏపిసి చైర్మన్ మంజుల, గ్రామ సెక్రెటరీ సంతోష్ కుమార్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, సాయిలు, చంద్రమోహన్, శర్వాని, వినీల్ కుమార్ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు 99 రోజుల కార్యాచరణపై చర్చ

మెండోరా, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మెండోరా ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణపై మండల స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. లక్ష్మణ్ తెలిపారు. ఈ సమావేశం నేడు ఉదయం 9 గంటలకు మెండోర రైతు వేదికలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాలు, కొత్త పథకాలపై సమగ్రంగా చర్చించడంతో పాటు లబ్ధిదారుల అభిప్రాయాలను స్వీకరించి మండల స్థాయి సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని సమస్త గ్రామ సర్పంచ్లు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సమావేశానికి హాజరుకావాలని సూచించారు. అలాగే గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ గ్రామాలలో టాం-టాం ద్వారా ప్రజలకు సమాచారం అందించి అధిక సంఖ్యలో ప్రజలు సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.






## గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించిన గౌడ సంఘం

**- కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌడ సంఘం సభ్యులు.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణంలోని టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో వేల్పుగొండ, సింగరాయపల్లి గ్రామాల గౌడ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్లో చేరినట్లు తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ., రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ గౌడ్, శంకర్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజా గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రామస్వామి గౌడ్, అంజా గౌడ్, నవీన్ గౌడ్, చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్పేట్ బస్టాండ్లో వ్యాపారాల తొలగింపునకు నోటీసులు

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 14(మనం న్యూస్): మండలంలోని గోపాల్పేట్ బస్టాండ్ వినియోగంలోకి రావడంతో బస్టాండ్ ప్రాంగణంలో కొనసాగుతున్న వ్యాపారాలను తొలగించేందుకు గ్రామపంచాయతీ చర్యలు ప్రారంభించింది. ఈ మేరకు సంబంధిత వ్యాపారులకు



నోటీసులు జారీ చేసినట్లు గ్రామ కార్యదర్శి రాజు తెలిపారు. బస్టాండ్ పరిధిలో దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల వెంటనే ప్రాంగణాన్ని ఖాళీ చేయాలని వ్యాపారులకు సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో ఎవరైనా ప్లెక్సీలు ఏర్పాటు చేయాలనుకుంటే ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లెక్సీలను తొలగించబడతాయని హెచ్చరించారు. గ్రామపంచాయతీ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో చర్యలు తప్పవని అధికారులు తెలిపారు.



## ఫార్మసీని ప్రారంభించిన కామారెడ్డి ఛైర్పర్సన్.

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో నూతనంగా ప్రారంభమైన ఫార్మసీ అండ్ సర్జికల్స్ దుకాణ ప్రారంభోత్స కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఫార్మసీ ప్రారంభించి, వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మజీద్, అంజాద్, సత్యం, గణేష్, బబ్లు, లడ్డు, సిద్దిక్, జావీద్, స్వప్న లక్ష్మి నారాయణతో పాటు ఫార్మసీ సిబ్బంది దిలీప్, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





## అశోక్ నగర్లో లోడ్ సమస్యకు చెక్

**- కొత్త శ్రీరామ్ నగర్ ఫీడర్ ప్రారంభం.**

కామారెడ్డి, ఏప్రిల్ 15 ( మనం న్యూస్ ): కామారెడ్డి పట్టణ కేంద్రంలో వేసవి యాక్షన్ ప్లాన్లో భాగంగా అశోక్ నగర్ 11కేవీ ఫీడ్ప ఉన్న లోడ్ సమస్యను తగ్గించేందుకు అధికారులు ఫీడర్ను విభజించి కొత్తగా 11కేవీ శ్రీరామ్ నగర్ ఫీడర్ను ఏర్పాటు చేశారు. ఈ ఫీడర్ను బుధవారం ఎస్ఈ ఈ. సలియా పర్యవేక్షణలో, డీఈ (ఆపరేషన్స్) కల్యాణ చక్రవర్తి, ఏడీఈ అశోక్ సమక్షంలో విజయవంతంగా ప్రారంభించారు. దీంతో ఆ ప్రాంత వినియోగదారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందనున్నట్లు అధికారులు తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

నిజాంసాగర్, ఏప్రిల్ 15( మనం న్యూస్ ): ఉమ్మడి నిజాంసాగర్ మండలంలోని మహమ్మద్ నగర్ లో గల సర్పంచులు, ఉపసర్పంచులకు ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎరైవ్ ఎలైవ్ ప్రోగ్రాంలో ఆర్టీఏ అధికారులు రోడ్డు భద్రత సూచనలు, నిర్దేశాలు అనగా హెల్మెట్ ధరించటం, డ్రైవింగ్ చేస్తూ పాటించాల్సిన జాగ్రత్తలు, సీట్ బెల్ట్ ధరించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మోటార్ వాహన అధికారులు కే ఉదయ్ కుమార్, కే మధుకర్ మరియు వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

